వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
సోమవారం 13 ఏప్రిల్ 2026



## భక్తీ శ్రద్ధలతో శ్రీ నందీశ్వరాలయ మండల పూజ



**వేంపల్లి: ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండలంలోని నందిపల్లె గ్రామంలో రూ.6కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయంలో ఆదివారం భక్తీ శ్రద్ధలతో మండల పూజ నిర్వహించామని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అర్చకులు బద్రి స్వామి నేతృత్వంలో అర్చక స్వాములు సాయి,కృష్ణ శర్మ స్వాములచే వేద మంత్రోచ్చారణతో మహాశాంతి అభిషేకం, జలాభిషేకం, పుణ్యాహావచనం, కలశద్వాసన,కలశ ప్రదక్షిణ,రుద్ర హోమము, కలశ హోమం, మహా మంగళ హారతి,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అభిషేకం అనంతరం నందీశ్వరుడిని, పార్వతీ దేవిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 4000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోనే ఇలాంటి ఆలయ నిర్మాణం ఎక్కడ లేదని భక్తులు పేర్కొన్నారు. ఈ ఆలయానికి రోజురోజుకు భక్తజనం పెరుగుతుంది.

## అన్నమయ్య థీమ్ ప్రాజెక్టులో నిషేధాజ్ఞలు

### సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానికుల వినతి

**రాజంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

కడప రేణిగుంట జాతీయ రహదారిలోని అన్నమయ్య థీమ్ పార్కులో విచ్చలవిడిగా, అడ్డం అదుపు లేకుండా జరిగే కార్యకలాపాలకు టీటీడీ ఆంక్షలు విధించింది. ఉదయం 6 నుంచి రాత్రి 7:30 గంటల వరకు మాత్రమే ప్రవేశం కల్పించారు. పాదరక్షలతో అన్నమయ్య విగ్రహం వద్దకు వెళ్లకూడదని స్పష్టం చేశారు. గేటు బయట పాదరక్షలు వదిలి వెళ్లాలని సూచించారు. అంతేకాకుండా బయటి నుంచి లోపలికి వెళ్లే సమయంలో ఎలాంటి ఆహార పదార్థాలను తీసుకెళ్లకూడదని స్పష్టం చేశారు. రాత్రివేళ కొందరు ఆకతాయి వెధవలు మద్యం సేవించడం ఎక్కడబడితే అక్కడ పారవేయడం లాంటి చర్యలు తీసుకోవడంతో టిటిడి కఠినంగా ఆంక్షలు విధించింది. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి మరింత కట్టు దిట్టంగా చేస్తే అన్నమయ్య థీమ్ పార్క్ లో బాగుంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




ఆంక్షల బ్యానర్ ఏర్పాటు చేసిన దృశ్యం

### ప్రతిష్టాత్మక జాతీయ రహదారి ప్రాజెక్టు పనులు

# జరిగే తీరిదేనా?




మామండూరుసమీపంలో మార్కింగ్ వేసిన దృశ్యం

నత్త నడకన కడప రేణిగుంట గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే పనులు
ఇంకా సరిహద్దుల గుర్తింపు దశలోనే...
జంగిల్ క్లియరెన్స్ కూడా పూర్తికాని పరిస్థితి
సబ్ కాంట్రాక్టర్తో సకాలంలో పనులు జరిగినా?
ఇప్పటికే ఈ ప్రాజెక్టు మూడేళ్లు ఆలస్యం
రూ.2254 కోట్ల విలువైన పనులు ఇలాగేనా జరిగేది?

**ఒక ప్రతిష్టాత్మక జాతీయ రహదారి ప్రాజెక్టు పనులు నత్తను మరిపిస్తున్నాయి. అసలే ప్రాజెక్టు మూడేళ్లు ఆలస్యం. దీనికి తోడు అసలు నిర్మాణ సంస్థ సబ్ కాంట్రాక్టులు ఇచ్చింది. వారు మరికొందరికి ఇస్తున్నారు. పనులు ప్రారంభమై రెండు నెలలు కాస్తున్నా కనీసం సరిహద్దులు కూడా ఇంకా నిర్ణయించే ప్రక్రియ పూర్తికాలేదు. జంగిల్ క్లియరెన్స్ కు దిక్కు లేదు. ఇలాగైతే ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది ఎప్పుడు? ప్రజలు నాలుగు వరసల రహదారి నిర్మాణం సాకారం అయ్యేది ఎప్పుడు అంటున్నారు. ముంబై చెన్నై రైల్వే కారిడార్ ఎంత ముఖ్యమో జాతీయ రహదారి కూడా అంతే ముఖ్యం. ఇలాంటి ప్రాజెక్టుపై జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ చొరవ చూపకపోతే నిర్దిష్ట కాలంలో ప్రాజెక్టు పూర్తి ఆషామాషీ కాదు. కడప రేణిగుంట గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి సంబంధించి వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.**



నాలుగు వరసల రహదారి సాకారం అయ్యేది ఎప్పుడు

**రాజంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ 2022 23 ఆర్థిక సంవత్సరంలో ఈ జాతీయ రహదారి నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది.2299.05 కోట్ల అంచనా వ్యయంతో 122 కిలోమీటర్ల నాలుగు నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2022 అక్టోబర్లో టెండర్లు పిలిచింది. టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే నాటికి రెండు నెలలు పట్టింది. ఈ పనులను విజయవాడకు చెందిన ఇన్ఫ్రా సంస్థ అంచనా వ్యయం కంటే 44.62 కోట్ల తక్కువకు కోడ్ చేసి ఈ రహదారి పనులను కైవసం చేసుకుంది. 2023 ఆగస్టు 6న రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి వద్ద రాజంపేట రాయచోటి రహదారిలో పనులను సంస్థ ప్రారంభించింది. కొద్దిరోజులకే మరలా బిచానా ఎత్తివేసింది. ఫారెస్ట్ క్లియరెన్స్ రాకపోవడంతో నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సాధారణ అటవీశాఖ అనుమతుల పాటు దేశంలోనే అరుదైన వన్యప్రాణులు ఉన్న కారణంగా వన్యమృగ ప్రాధికార సంస్థ అనుమతులు కూడా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సెన్సిటివ్ జోన్ అనుమతులు రావడంలో తీవ్ర జాప్యమైంది. పలుమార్లు ఉన్నత స్థాయిలో అధికారుల బృందం పర్యటించిన తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో అధికారికంగా అనుమతులు లభించాయి. రెండు ప్యాకేజీలుగా ఈ ప్రాజెక్టు పనులను చేపడుతున్నారు. జిల్లా కేంద్రమైన కడప నుంచి రేణిగుంట చెక్పోస్ట్ వరకు ఈ జాతీయ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రస్తుత జాతీయ రహదారి పక్కనే శనీశ్వర స్వామి ఆలయం పక్కనే ఉన్న అమ్మవారి ఆలయం వద్ద నుంచి ఈ ప్రాజెక్టు భాకరాపేట మీదుగా శివుని పల్లె సమీపంలో ప్రస్తుతం జాతీయ రహదారి పక్కనే ఉన్న కాశీనాయన ఆశ్రమం వద్ద రైల్వే ట్రాక్ పైన వెళ్లేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఈ మేరకు ఇక్కడ సరిహద్దులు కూడా నిర్ణయించారు. భాకరాపేట రైల్వే స్టేషన్ దాటిన తర్వాత రైల్వే ట్రాక్ ఆవలి వైపు రహదారి పనులు ప్రారంభమవుతాయి. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని బుడుగుంట పల్లె వరకు రైల్వే ట్రాక్ పక్కనే అటవీ ప్రాంతం గుండా, కొన్నిచోట్లభూములలో ఈ రహదారి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అక్కడి నుంచి శెట్టిగుంట మీదుగా రేణిగుంట వరకు దాదాపు ప్రస్తుతమున్న రహదారి పక్కనే ఎడమవైపున జాతీయ రహదారిని నిర్మించనున్నారు .ఎందుకంటే తిరుపతికి వెళ్లే మార్గంలో కుడివైపున రైల్వే ట్రాక్ ఉండడంతో దాదాపు రిజర్ ఫారెస్ట్ లో ఎడమ చేతి వైపునే రహదారి నిర్మించనున్నారు. ఈ మేరకు బాలపల్లి నుంచి మా మండూరు వరకు దాదాపు సరిహద్దులు నిర్ణయించారు.1 ప్యాకేజ్ నిర్మాణాన్ని కడప నుంచి చిన్న ఓరంపాడు వరకు 64 కిలోమీటర్ల దూరం 1245.66 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పూర్తి చేశారు. టెండర్లలో అంచనా కంటే ఇన్ఫ్రా సంస్థ 0.02 శాతం తక్కువకు అంటే 1222.11 కోట్లతో పనులు కైవసం చేసుకుంది.2 ప్యాకేజీ పనులు చిన్న ఓరంపాడు నుంచి రేణిగుంట వరకు 57 కిలోమీటర్ల దూరం 1053.39 కోట్ల అంచనా తో టెండర్లు పిలిచారు. ఈ పనులను 1032.32 కోట్ల అంచనా తో పనులు దక్కించుకుంది. దాదాపు ప్రాజెక్టు అనుకున్న దాని కంటే మూడున్నర సంవత్సరాలు ఆలస్యంగా పనులు ప్రారంభించిన నేపథ్యంలో తాజా ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అనుకున్న వ్యయం కంటే వందల కోట్లు పెరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఈ జాతీయ రహదారి నిర్మాణంలో కీలకమైన రెండు రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణాలు జరగాల్సి ఉంది. చెయ్యేరు నదిపై నందలూరు మండలంలోని కుమ్మర పల్లె గొల్లపల్లెమధ్య ప్రారంభమై గుండ్లూరు వరకు హై లెవెల్ వంతెనను నిర్మించాల్సి ఉంది. అలాగే సెట్టిగుంట వద్ద 2.5 కిలోమీటర్లు ,మా మండూరు వద్ద 2.3 కిలోమీటర్లు, రేణిగుంట వద్ద 3.2 కిలోమీటర్ల దూరం 3 బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు నిర్మించనున్నారు. 92 సర్వీస్ రోడ్లను 43 అండర్పాస్లను మొదట డిజైన్ చేశారు. తాజాగా వన్యప్రాణులు సంచరించేందుకు మరికొన్ని అండర్పాస్లను నిర్మించనున్నట్లు తెలిసింది. ఈ రహదారి నిర్మాణం కోసం 1066 ఎకరాల భూమిని భూసేకరణ కూడా చేశారు.దాదాపు నష్టపరిహారం ప్రక్రియ కూడా పూర్తయింది. ఈ నేపథ్యంలో పనులు వేగంగా చేయాల్సి ఉండగా నత్త నడకన సాగుతున్నాయి. రాజంపేట మండలం ,నందలూరు మండలంలో కొంతవరకు జంగిల్ క్లియరెన్స్ చేసి చదువు చేశారు. మిగతా చోట్ల ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. రైల్వేకోడూరు నియోజవర్గంలో ఇంతవరకు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్లేదు. తిరుపతి జిల్లా పరిధిలో కేవలం కరకంబాడి వద్ద ఈ రహదారి నిర్మాణం కోసం కొన్ని భవనాలను తొలగించారు. మరికొన్ని భవనాలకు మార్కింగ్ వేశారు. కాగా గతంలో 1995 ప్రాంతంలో ఈ రహదారి పనులు చేపట్టిన కేఎంసీ నిర్మాణ సంస్థ మొత్తం బ్రిడ్జిలను ప్రముఖ సంస్థకు ఇచ్చింది. చెయ్యేరు నదిపై బ్రిడ్జి నిర్మాణాన్ని ఓ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ కు అప్పగించింది. సకాలంలో నిర్మాణం పూర్తి చేశారు. దీనివల్ల రహదారి పనులకు ఇబ్బంది లేకుండా త్వరగా జరిగాయి. గతంలో దాదాపు రహదారి నిర్మాణం అంతా దాదాపు గ్రామాల మీదుగానే వెళ్లడంతో చాలా వరకు ఆలస్యమైంది. ప్రస్తుతం ఆ పరిస్థితి కూడా లేదు. దాదాపు 70 శాతం రహదారి నిర్మాణం అంతా ఫారెస్ట్ మీదనే వెళుతుంది. దీనివల్ల త్వరగా పనులు తిరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఇకనైనా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రతిష్టాత్మక జాతీయ రహదారి నిర్మాణం పనులపై చొరవచూపి పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రిజర్వుఫారెస్ట్ లో జాతీయ రహదారి సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసినదృశ్యం



భాకరాపేట బద్వేల్ రోడ్డులో ఫ్లై ఓవర్ నిర్మాణం జరగనున్న ప్రాంతం ఇదే



చెయ్యూరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించనున్న చోటు ఇదే

## ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలి

- మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
- ఎస్సై తులసీ నాగప్రసాద్



**పెండ్లిమర్రి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. ఆదివారం వెల్లటూరు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రతి దిన్వచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణిస్తే వారు సీటు బెల్టు తప్పక ధరించాలన్నారు. చిన్నచిన్న విషయాలకు జైలు పాలు కావొద్దన్నారు. పిల్లల్ని దృష్టిలో ఉంచుకొని వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా రౌడీషీటర్లకు క్రమశిక్షణ పాటించాలని లేనిపక్షంలో గ్రామబహిష్కరణ తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

**జమ్మలమడుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పోలీసు స్టేషన్ నందు ఆదివారం జమ్మలమడుగు డీఎస్పీ రౌడీషీటర్లు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని వీడి, సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరండా ఉండాలని, ప్రజా శాంతికి భంగం కలిగించకూడదని రౌడీషీటర్లు హద్దు మీరితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నేరాల నియంత్రణలో రౌడీషీటర్లపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### హిందూ స్మశాన వాటికలో

## చురుకుగా అభివృద్ధి పనులు



**రాజంపేట ,ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాజంపేట మండలపరిధిలోని కారంపల్లి పంచాయతీలో ప్రభుత్వం హిందువులకు కేటాయించిన స్మశాన వాటిక అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. వైసీపీ రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కోసం 15 లక్షలు కేటాయించారు .ఈ పనులు ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నాయి. అలాగే మండల పరిషత్ అభివృద్ధి నిధుల నుంచి ఐదు లక్షలు స్మశాన వాటికలో బోరు, మోటర్ ,గది నిర్మాణానికి కేటాయించారు. ఈ పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటికే ఎంప్రేడా మైనింగ్ సంస్థ అధినేత ఆకేపాటి విక్రమ్ రెడ్డి ఆర్థిక సహకారంతో స్మశాన వాటిక చదును కార్యక్రమాలు పూర్తి చేశారు.దాతృత్వం కలిగిన దాతలు ఎవరైనా ముందుకు వచ్చి దత్తత తీసుకుని ఇంకా మిగిలిన హిందూ స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.హిందూ స్మశాన వాటికను దత్తత తీసుకొని పక్షంలో ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు అభివృద్ధికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి మున్సిపాలిటిపరిధిలోని ప్రజలకుఉపయోగపడేలా చేయూత నివ్వాలన్నారు.



## అలరించిన సంస్కృతి కార్యక్రమాలు..

**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

కడప శిల్పారామంలో సంస్కృతి కార్యక్రమంలో అలరించాయి. ఆదివారం కడప శిల్పారామంలో కళావేదిక పైన కడప పబ్లిక్ స్కూల్ వారిచే రోడ్ యాక్సిడెంట్ జరక్కుండా సెన్సార్, టెక్నాలజీ డెవలప్మెంట్ గురించి ఇండియాలో కడప పబ్లిక్ స్కూల్ టాప్ 15 లో నిలిచిందనీ శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాదు తెలిపారు. రోడ్ యాక్సిడెంట్ జరగకుండా సెన్సార్ గురించి విద్యార్థులు వివరించినారు. అనంతరం బద్వేల్ చెందిన అనూష డాన్స్ అకాడ వారిచే సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు.



## గోడపత్రం ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

స్థానిక హర్ష హాస్పిటల్లో ఏపీ రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.దశరథరామయ్య, ప్రధాన ఉపాధ్యక్షులు డా.కె.నాగేంద్ర ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ మంగళగిరిలో జరగనున్న పద్మశాలి మహాసభ గోడపత్రం ఆదివారం విడుదల చేయడం జరిగింది. చేనేతలకు ఈ ఏడాది నుంచి నేతన్న నేస్తం అమలు చేస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరియు పద్మశాలీయులు సమస్యలు ప్రభుత్వానికి తెలుపుతూ సీఎం, డిప్యూటీ సీఎంలు ముఖ్య అతిథులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు చింతలపల్లి రుద్రమహేశ్వరుడు, పద్మశాలీయులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి

వేంపల్లె: ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఉత్తమ సమాజ నిర్మాణానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా. యోగేశ్వర్ బాబు లు వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో మానవత సంస్థ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ప్రముఖ వైద్య నిపుణులు డా.శివకృష్ణ, డా.అపర్ణ లతో పాటు అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వివిధ రకాల సాధారణ వైద్య సేవలతో పాటు కంటి సంబంధిత సమస్యలపై వైద్య సేవలను అందించారు. మానవత సంస్థ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగేశ్వర్ బాబు, మానవత కుటుంబ సభ్యులు, విద్యార్థి వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు. వేంపల్లె మండలం, చుట్టు ఉన్న గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, డా.యోగేశ్వర్ బాబు లు మాట్లాడుతూ గడిచిన కొన్ని దశాబ్దాల కాలం నుంచి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ అనేక రకాల సేవలు అందిస్తున్నామని వివరించారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు దాతలు కూడా ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు కావలి క్రిష్ణతేజ, డాక్టర్ రంగయ్య, డా.రాజారాం, రామమునిరెడ్డి, తేజ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, గణపతి, నవనీశ్వర, నవగ్రహ పున ప్రతిష్ట విగ్రహ ఉత్సవాలలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా 5 రోజుల పాటు దేవాలయంలో వివిధ రకాల పూజలు, అభిషేకాలు, మహా మంగళ హారతి, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఆలయ నిర్వాహకులు స్వాగతం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కారు బైక్ ఢీ: వ్యక్తికి గాయాలు

సంబేపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి నారాయణరెడ్డి పల్లె సచివాలయాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓర్సు వాసుదేవ అనే వ్యక్తి గాయపడ్డాడు పోలీసులు వివరాల మేరకు రాయచోటి మండలం గరుగుపల్లెకు చెందిన ఓర్సు వాసుదేవ తన ద్విచక్ర వాహనంలో సొంత పని నిమిత్తం నారాయణరెడ్డి పల్లెకు వచ్చి తిరిగి గరుగుపల్లి వెళ్తుండగా పీలేరు వైపు నుంచి వచ్చిన కారు ముందు భాగంలో ఢీకొనడంతో. ఈ ప్రమాదం సంబం ధించింది వాసుదేవకు తలకు గాయాలు కాగా కుడి చేయి ఎడమకాలకు గాయా లైనట్లు తెలిపారు చికిత్స నిమిత్తం క్షతగాత్రున్నీ రాయచోటి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనునున్నట్లు పోలీసులు తెలిపారు.

## చలివేంద్ర ప్రారంభోత్సవం

బద్వేలు అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఊరిబిండి మహేష్ రెడ్డి, పరిటాల వెంకట సుబ్బయ్య (ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్), దేవిరెడ్డి తులసి రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రను కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మచూరు సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగభగమంటున్నా భానుడి ప్రతాపానికి ప్రజలు దాహార్తితో ఇబ్బంది పడుతున్నటువంటి ఈ నేపథ్యంలో పట్టణంలో అనేక చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోష్కర్మన్నారు, ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికులు బస్సులు కోసం వేసి ఉంటారని వేసవి తాపాన్ని తీర్చేందుకు బస్టాండ్లో చలివేంద్రం ఏర్పాటు చాలా అభినందనీయమన్నారు, మరికొందరు కూడా ముందుకు వచ్చి వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు అన్నారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ బద్వేలు నియోజకవర్గం నాయకులు, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, కొంకుల రాంబాబు అరవ శ్రీనివాసులు రెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి,పాలకొండు రాజశేఖరరెడ్డి, జహంగీర్ భాష ప్రసాద్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సంక్షేమానికి కృషి చేస్తా



ఎడ్యుకేషన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

నూర్బాష్ దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలమూరు వెంకట ప్రసాద్ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దూదేకులు సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై శ్రద్ధ చూపాలని సూచించారు. టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గుంటూరు నజీర్ కూడా సహకారం అందిస్తామని చెప్పారు. సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

మైదుకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్, గ్రామాలలో ప్రజలకు కనీస మోలిక సౌకర్యాలు కల్పించాలని, రోడ్లు, డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు తొలగించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ఆధ్వర్యంలో పట్టణ కడప రోడ్డు అంబేద్కర్ సర్కిల్ లో ఆదివారం జరిగిన మున్సిపల్ అభివృద్ధిపై చర్చ వేదికలో అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మైదుకూరు పట్టణం గ్రామ పంచాయతి నుండి, మున్సిపాలిటీగా మారి 14 సంవత్సరాల కాలం జరిగిన ప్రజలపై పన్నుల భారం తప్ప ప్రజలకు కల్పించాల్సిన మోలిక సౌకర్యాలు కల్పించకుండా పంచాయతి స్థాయి సౌకర్యాలు లేకుండా దారుణంగా ఉన్నాయని పాలకులు, అధికారులు మున్సిపాలిటీలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని ప్రజాధనాన్ని దోచుకున్నారని మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పైన ఇరువురు రాజకీయ నాయకులు స్పందించకపోవడం ఇంతకన్నా దారుణం ఇంకొకటి లేదన్నారు. మైదుకూరు పట్టణంలో పెరిగిన హిందూ జనాభాకు అనుగుణంగా స్మశాన వాటిక సౌకర్యం,ఎండోమెంట్ పరిధిలో ఉన్న భూముల ఆక్రమణలు, ఆలయాల ఆదాయ రాబడి, ప్రభుత్వ స్థలాలలో గద్దల్లా వాలిపోతున్న అక్రమ దారులు, ప్రధాన రహదారులలో పంట కాలువల ఆక్రమణల పర్వం కొనసాగుతున్న చర్యలు, పట్టణ జనాభా కు తగ్గ ప్రణాళికలు, సౌకర్యాలు కల్పించడంతోపాటు భవిష్యత్ తరాలకు వృద్ధులకు, పిల్లలకు, పట్టణ ప్రజలకు, సేద తీరడానికి పచ్చదనంతో పార్కు సౌకర్యం కల్పించాలని, పట్టణంలోని ప్రధాన రోడ్లలో కాలువల పైన గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు.పై సమస్యల పైన ఈ నెల 20వ తేదీన రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలను ప్రజా సంఘాలను కలుపుకొని కడప జిల్లా కలెక్టర్, మైదుకూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ కడప ఆర్డీవో వారికి వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, శ్రీనివాసులు, నరసింహులు, రాజా, చిన్న సుబ్బారెడ్డి, సుబ్బయ్య, సుబ్బరాయుడు, వెంకటేష్, మహబూబ్ బాషా వీరబ్రహ్మేంద్ర స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచును పరామర్శించిన ఎంపీ



వేంపల్లె: ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి వేంపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్యను పరామర్శించారు. ఆదివారం వేంపల్లెలోని రామలింగయ్య స్వగృహంలో ఎంపీ యోగక్షేమాలపై ఆరాతీసారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,ఏ అవసరమైన తన దృష్టికి తేవాలని కోరారు. మాజీ సర్పంచ్ రామలింగయ్య సర్పంచ్ గా విశిష్టమైన సేవలు అందించారని ఎంపీ గుర్తు చేశారు.

## నారీ శక్తితో నవభారత నిర్మిస్తున్న మోడీ ప్రభుత్వం

వేంపల్లి: ఏప్రిల్ 12 ప్రభాతవార్త



నారీ శక్తితో నవ భారతాన్ని నిర్మిస్తున్న మోడీ ప్రభుత్వం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు చట్ట సభల్లో కీలక పాత్ర పోషించినప్పుడే రాష్ట్ర దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి అధినియం ద్వారా మహిళా రిజర్వేషన్లను కల్పించడం జరుగుతుందని చెప్పారు దశాబ్దాలుగా అందని ద్రాక్షలా ఉన్న 33 మహిళా రిజర్వేషన్ల కలను మోదీ ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశపరిచి మహిళా రిజర్వేషన్ల బిల్లును పాస్ చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశాభివృద్ధిలో నారీ శక్తిని అగ్రస్థానంలో నిలబెట్టడమే ఈ బిల్లు యొక్క లక్ష్యం అని చెప్పారు.

# షర్మిలమ్మను చిలుకతో పోల్చడం మహిళలను గౌరవించడమా

### మహిళల గౌరవం పట్ల రాచమల్లు ద్వంద్వవైఖరి పై ధ్వజం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మను చిలుకతో పోల్చడం మహిళల గౌరవం పట్ల మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ద్వంద వైఖరిపై ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వైయస్ షర్మిలమ్మ అడుగుతున్న ప్రామాణిక ప్రశ్నలకు సమాధానం చెప్పలేక రాచమల్లు వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన సమయంలో దృష్టి మళ్లించే ప్రయత్నం చేయడం ఆయన అజ్ఞానానికి అసమర్థతకు నిదర్శనమన్నారు. ఒకసారి ఆస్తుల కోసం అని మరోసారి చంద్రబాబు నాయుడు ఎలా చెబితే అలా మాట్లాడుతుందని స్థిరత్వం లేని ఆరోపణలు చేస్తున్నారని భవిష్యత్తులో ఇంకో కొత్త కథ అల్లుతారని ఎద్దేవా చేశారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు ప్రజలకు అవసరం లేదని ప్రజా సమస్యలు అభివృద్ధి గురించి జరగాలన్నారు గత వైసిపి పాలనలో అమరావతి రాజధాని ఎందుకు పూర్తి చేయలేదని మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళానికి గురిచేసింది వైసిపి కాదా అని ప్రశ్నించారు ఎన్నికలకు ముందు ప్రత్యేక హోదా లాంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయి కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం ఎక్కడికి పోయింది అన్నారు రాష్ట్రానికి అప్పులు కాదు కేంద్రం నుంచి గ్రాండ్ రావాలని ప్రత్యేక హోదా కావాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందన్నారు ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై మాట్లాడాలని సూచించారు మహిళల గౌరవం గురించి మాట్లాడే మీరు షర్మిలమ్మను చిలకతో పోల్చడం వైసీపీ ద్వంద వైఖరి స్పష్టమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న మహిళ శక్తి షర్మిలమ్మ అని ఆమె ఎవరు స్క్రిప్ట్ మీద రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు ఒకే కులానికి మాత్రమే చంద్రబాబు పని చేస్తున్నారని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు రాష్ట్రంలో ఇప్పటికే 150కి పైగా ప్రజా సమస్యలపై కార్యక్రమాలు పోరాటాలు కాంగ్రెస్ పార్టీ చేసిందని తెలిపారు అయితే వైసిపి రాజకీయాలు మాత్రం కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టేవి గా మారాయి అన్నారు ఒక రాష్ట్ర అధ్యక్షురాలిగా షర్మిలమ్మ ధైర్యంగా ప్రశ్నిస్తుంటే తట్టుకోలేక వైసీపీ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని విమర్శించారు ఇప్పటికైనా వైసీపీ వైఖరి మార్చుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజల తీర్పు కఠినంగా ఉంటుందన్నారు ఇలాంటి రవికుమార్ మాటలు అవమానకర వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మీకు గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తుందన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



ప్రమాదంలో గాయపడ్డ వాసిఫ్

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని మొరవవడ్డిపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలు పీలేరు పట్టణం నాగిరెడ్డి కాలనీకి చెం దిన వాసిఫ్ (30) ద్విచక్రవాహనంలో తలపులకు బయలుదేరాడు. ముందు వెలుతున్న ఆటోను ఓవర్టేక్ చేయబోయి తలపుల నుంచి పీలేరు వైపు ఎదురుగా వచ్చిన కారును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో వాసిఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయన్ను పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరించారు. పీలేరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## టమోటా మొక్కకు పక్షిగూడు

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



టమోటా మొక్కకు అరుదైన పక్షి సంతానోత్పత్తి చేసింది. ఏపుగా పెరిగిన టమోటా మొక్కకు, కట్టెకు మధ్యలో పక్షి నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ పిల్లలు చూడముచ్చటగా ఉన్నాయి. ఎంతో భద్రతగా గూడును తయారు చేసి అందులో గుడ్లుపెట్టడంతో అవి పొదిగి పిల్లలుగా మారాయి. రామసముద్రం పరిధిలో ఓ రైతుకు చెందిన టమోటా పొలంలో ఈ పక్షి గూడును రైతులు గుర్తించారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

సుండుపల్లె, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :

ఏప్రిల్ 14న ఉదయం 9 గంటలకు టీ సుండుపల్లెలో జరగబోతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కులమత వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి ఐక్యంగా జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కె వి రమణయ్య తెలియజేయారు.మన కోసం మన భవిష్యత్తు కోసం తన జీవితాన్ని ధారబోసిన ఓ మహా మేధావికి ఘన నివాళి అర్పించుకుందాం. ఏప్రిల్ 14న ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జరుపబోతున్నాం. కావున అందరము కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాం.

# అవోప ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, పింఛన్ పంపిణీ

బద్వేలు అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

బద్వేల్ అవోప కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డయ్య,సెక్రటరీ సి.వి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో దాతల సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరం, మరియు ఉచిత పింఛన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, పింఛన్ కు విచ్చేసిన పలువురికి కొంజేటి వెంకట సుబ్బారావు ధర్మపత్ని లక్ష్మీ తాయారమ్మ, పద్మావతి మెడికల్ స్టోర్ దరిశి సుబ్బరాజా వారి కుటుంబ సభ్యుల సహకారంతో అల్పాహార విందును ఏర్పాటు చేయటం జరిగింది.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పెన్షనర్లందరికీ టోపీలను అందజేయడం జరిగింది. అలాగే సంతూర్ కంపెనీ డీలర్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి సంతూర్ సబ్బులను డిటర్జెంట్ సబ్బులను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా హోమియో డాక్టర్స్ డాక్టర్ బి.నాగ శివాని డాక్టర్ ఎస్ పూజిత లు మాట్లాడుతూ వయసు పైబడిన పెద్దలు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ముఖ్యంగా ఏదైనా ఆరోగ్య సమస్యలు సంభవించినప్పుడు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సంబంధించిన వైద్యులు సలహాలు తీసుకోవడం వలన ప్రాథమిక దశలోనే ఆరోగ్య సమస్యలు అదుపు చేసుకోగలరన్నారు, నిర్లక్ష్యం వహించినప్పుడు వయస్సుపై పడిన వారికి అనేక రకాల ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయన్నారు, ప్రతి నెల ఆవోప కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హోమియో క్యాంపును ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి ఆర్యవైశ్యులకు అవసరమైన మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు, ముఖ్యంగా వేసవికాలంలో వయసు పైబడిన ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అవోప ఉపాధ్యక్షులు కొంజేటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు అయ్యప్ప వెంకటరమణయ్య తదితర కమిటీ సభ్యులతో పాటు మహిళా మండలి సభ్యులు. పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.





## సమాజసేవలో మహబూబ్ స్టోన్ క్రషర్ ప్రొప్రైటర్ షఫీవుల్లా

కలికిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

సమాజసేవలో కలికిరి మండలం గడీకి చెందిన మహబూబ్ స్టోన్ క్రషర్ ప్రొప్రైటర్ షేక్ షఫీవుల్లా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు అండగా ఉంటూ ఉచిత ఖత్నా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద పిల్లలకు అందరికి ఉచితంగా మందులు, గోదుమపిండి, నెయ్యి, బెల్లం, రాగిపిండి పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా ఆపదలో ఉండి బాదపడుతూ ఉంటే వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఎవరు ఏ ఆపదలో ఉన్నా తానున్నానంటూ వారికి అండగా నిలిచి తన వంతు సహాయం చేస్తున్నారు. ఈనెల 26వ తేదీ ఆదివారం తమ స్వగ్రామమైన గడీ గ్రామంలో ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా.టి.అబ్దుల్ రజాక్, డా.షేక్ జాకీర్ బాషాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత ఖత్నా కార్యక్రమం గడీలోని మదీనా మసీదులో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. వివరాలకు 9492378754, సాహుల్ 8886431204 నంబరును సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ అంతరానికి ప్రజలు సహకరించాలి

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

ఈనెల 13,వ తారీకు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి 6 గంటల వరకు బద్వేల్, గోపవరం, అట్లూరు,బి,మటం మండల పరిధిలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫర అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. లక్ష్మీపతి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం, కులాయప్ప, ఏఈఈ శివకుమార్, ఏఈ మేరీ షర్మిల రాణి తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని ఉద్దేశంతో సోమవారం 132/33 సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని వారు తెలిపారు, అనంతరం యధావిధిగా విద్యుత్ సరఫరా అందజేస్తామని వారు తెలిపారు, ఇందుకు విద్యుత్ వినియోగదారులు అందరు కూడా సహకరించాలని వారు తెలిపారు

# గుండెపోటుతో పబ్బతి లక్ష్మీదేవి మృతి

### నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వ్యాపారస్తులు

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లో నివాసముండే పబ్బతి లక్ష్మీదేవి (76) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది, వివరాల్లోకి వెళితే పబ్బతి లక్ష్మీదేవికి ఇద్దరు కుమారులు ఒకరు పబ్బతి సుబ్బారావు శివరాం కుమార్తె వెంకట సుధామణి,కుమారి కలరు, లక్ష్మీదేవి ప్రతిరోజూ మాదిరే ఆమె పనులు ఆమె చేసుకుంటూ ఉండేది, ఇటీవల కాసిన ఎండల తీవ్రతతో శనివారం ఒక్కసారిగా స్పృహ కోల్పోయింది, గమనించిన వారి కుమారులు లక్ష్మీదేవిని పలకరించగా ఆమె నోట్లో మాట రాలేదు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుసుకున్నారు, మంచితనానికి మారుపేరుగా నిలిచిన లక్ష్మీదేవి మృతి పలువురిని కలవరపాటుకు గురిచేసింది, విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా, ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సెక్రటరీ ఉరి శ్రీనివాసులు కొప్పరపు శ్రీనివాసులు మాలేపాటి వెంకటేశ్వర్లు సుబ్బరాయుడు పబ్బతి సత్యనారాయణ మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, చక్ర పాణి,హజరత్, మాజీ ఆర్యవైశ్య వర్తక్ సంఘం కమిటీ మెంబర్ సత్యనారాయణ, బ్రహ్మంగారి మఠానికి చెందిన ఆర్యవైశ్య సభా అధ్యక్షులు అయ్యప్ప వెంకట సురేష్ బాబు, యాదాళ్ల వెంకటసుబ్బయ్య, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ పబ్బతి గురుబ్రహ్మం, తోటంశెట్టి సతీష్ కుమార్, అఖిల భారత రెడ్డి సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తో పాటు పలువురు నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు మరియు వ్యాపారస్తులు మృతి చెందిన లక్ష్మీదేవి భౌతిక ఆయనకి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, మంచితనానికి మారుపేరుగా ఉంటూ అందరిలో కలిసిమెలిసి తిరుగుతూ అందరిని ప్రేమ అప్యాయతగా పలకరిస్తూ గుండెపోటుతో మృతి చెందిన పబ్బతి లక్ష్మీదేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆమె సేవలను ఆకాంక్షించారు.





## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.. సీఐ

ముద్దనూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సీఐ నగేష్ బాబు ఆదివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేపట్టారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలిగి సమాజంలో శాంతియుతంగా జీవించాలని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



## చోరీలపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ అనిల్‌కుమార్

కలికిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

మండలంలోని ప్రజలు, రైతులు చోరీలపై అప్రమత్తంగా ఉండాలని కలికిరి సీఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రివేళల్లో తమ పొలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల కేంద్రంలోని దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బయటి ప్రాంతాలకు వెళ్లే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయో..ఎండలు

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఎండలు బాగా మండుతున్నాయి. ఎండవేడిమిని ఎలా తట్టుకోవాలో అర్ధంకాని పరిస్తితి నెలకొంటోంది. చల్లటి నీటిలో ఈత ఆడాలనో ఈ చెట్టునీడనో నిద్రించాలనో, చల్లటి పానియాలు, ఆహారపదార్ధాలు తినాలని అనుకొంటారు. ఎక్కువ మంది ఈత ఆడాలని భావిస్తారు. మదనపల్లె, రామసముద్రంసమీపంలోని బావులు, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, స్విమ్మింగ్‌పూలు వద్ద చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఈత ఆడుతూ సేద తీరుతున్నారు. వేసవిలో యువకులు, విద్యార్థులకు ఇది ఒక సరదానే. ఎక్కడ చూసినా ఈత ఆడుతూ కనిపిస్తున్న దృశ్యాలే. మదనపల్లె సమీపంలోని నీటి బావి, స్విమ్మింగ్‌పూలు వద్ద ఈత ఆడుతూ ఆనందపడుతున్న యువకులు, విద్యార్థులను ప్రభాతవార్త కెమరాలో బంధించింది.


ఈత ఆడేందకు బావిలోకి దూకుతున్న విద్యార్థులు.

## కుక్కల దాడిలో దుప్పి మృతి



రాయచోటి టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త
వీరబల్లి మండలం గడికోట గ్రామం పెద్దూర్లో కొండపై నుంచి నీటి కోసం దిగిన దుప్పిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఘటనను గమనించిన గ్రామస్థులు ఫారెస్ట్ బీట్ అధికారికి సమాచారం అందించారు. అనంతరం పశువైద్యుడు డా. గణేష్ సిబ్బందితో చేరుకుని చికిత్స అందించినప్పటికీ, గాయాలు తీవ్రంగా ఉండటంతో దుప్పి ప్రాణాలు కోల్పోయింది.

## ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

### వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి



పీలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ సృష్టికర్త శ్రీ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని దళిత పెద్దలకు దళిత ఉద్యోగస్తులకు దళిత విద్యార్థులకు దళిత రాజకీయ నాయకులకు అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను ఈనాడు దళితులందరం ఈ స్థాయిలో ఉన్నామంటే అది మనకు అంబేద్కర్ పెట్టిన భిక్ష అని మర్చిపోకూడదు కావున అన్నమయ్య జిల్లా దళిత జాతి గర్వించేలా అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని కోరుచున్నాను. నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలో జయంతిని అందరూ పార్టీలు పక్కనపెట్టి జయప్రదం చేస్తారని చేయాలని మిమ్మల్ని అందరిని మీ మాల మహానాడు అధికార ప్రతినిధి వి. హరి కోరుకుంటున్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా అసత్య ప్రచారాలు

### మైఫోర్స్ మహేష్ ధ్వజం



మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త
రాష్ట్రంలో జరుగుతున్న రహదారుల అభివృద్ధిపై వైఎస్ఆర్ సీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మహేష్ విలేకరులతో మాట్లాడుతూ నాణ్యత పరీక్షల కోసం రోడ్డును కట్ చేస్తే, అది దెబ్బతిన్నట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం వారి ఓర్వలేనితనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రత్తిపాడు రహదారి నిర్మాణంలో భాగంగా నాణ్యతను పరీక్షించడానికి రోడ్డును కట్ చేశారని, అది తుది మెరుగులు దిద్దే ప్రక్రియలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అత్యంత పారదర్శకంగా పనులు చేస్తోందని, సోషల్ ఆడిట్‌లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అనుకూల మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి అసత్యాలను నమ్మవద్దని ఆయన కోరారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తున్న వ్యక్తులు, సంస్థలపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రజా ధనాన్ని బాధ్యతగా ఖర్చు చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు.

## గాండ్ల కులస్థులకు అన్యాయం చేసిన ప్రభుత్వం

### జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ



మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : గాండ్ల కుల కార్పోరేషన్‌ను పునరుద్దరించకుండా ప్రభుత్వం గాండ్ల కులస్థులకు అన్యాయం చేస్తుందని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం కడపకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు గ్లోసు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు సురేష్ రాజా, జోనల్ అధ్యక్ష కార్యదర్శులు చెంచురామయ్య, కిషోర్‌కుమార్‌లను కలసి కార్పోరేషన్ విషయంపై చర్చించారు. అన్ని కులాలకు కార్పోరేషన్‌ల పాలక వర్గాలను నియమించిన ప్రభుత్వం గాండ్ల కుల కార్పోరేషన్‌పై మాత్రం వివక్ష చూపడం బాదాకరమని తెలిపారు. కుప్పంలో గాండ్ల కులస్థులు అత్యధిక సంఖ్యలో ఉన్న దరిమిలా తమ కార్పోరేషన్‌కు సిఎం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకవర్గాన్ని తొందరగా ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వ పెద్దలతో చర్చించాలని రాష్ట్ర అధ్యక్షులును కోరారు. అనంతరం కడప, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

## భక్తి భావాలను పెంపొందించుకోవాలి

### రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు చినబాబు



మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజలు భక్తి బావాలను పెంపొందించుకొని సన్మార్గాంలో నడవాలని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని రూరల్ మండలం మాలేపాడు, వేంపల్లి గ్రామాల్లో జరిగిన చెన్నకేశవస్వామి తిరుణాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రతి గ్రామంలోనూ జాతర్ల నిర్వహణ జరుగుతుంటుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉంటూ భక్తి బావాలతో జాతర్లను నిర్వహించుకోవాలన్నారు. అనంతరం పెంచుపాడు గ్రామంలోని గ్రామ అధ్యక్షుని శంకర్ తల్లి పూలలక్ష్మమ్మ శుభస్వీకరణ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. చెన్నకేశవుస్వామి తిరుణాల కార్యక్రమంలో టిడిపి నాయకులు న్యాయవాది చిన్నక్రిష్ణ, మాలేపాడు మురళి, పెద్దారెడ్డి, మహబూబ్‌ఖాన్, ప్రకాష్, ప్రభుగౌడ్, బిజెపి శ్రీకాంత్, రమేష్, ఇన్నోవా రాజు పాల్గొన్నారు.

## అర్జీల సమాచారం కోసం 1100ను సంప్రదించాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : ప్రజలనుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం ఉదయం 10గంటల నుంచి ప్రజాసమస్యల పరిష్కారవేధిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం మదనపల్లెతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అర్జీదారులను మీకోసం వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చుని నమోదైన అర్జీల స్థితికి సంబంధించి 1100నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అర్జీలు విన్నవించే అర్జీదారులు ఆయా గ్రామ, మండల, డివిజన్‌ల్లోని అధికారులకు అందజేయాలని సూచించారు. మండలస్థాయిలో పరిష్కారం కాకపోతే ప్రజాసమస్యల పరిష్కార వేదికకు రావాలని తెలిపారు.

## నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త: పీలేరులో ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో తిరుపతి నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఎగ్జామ్స్ రాసిన పిల్లలకు, పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు తీసుకుంటామో ఏ కోర్స్ తీసుకుంటే ఏమేమి ప్రయోజనాలు ఉన్నాయో, తిరుపతి నారాయణ విద్యాసంస్థల డీజీఎం జె కొండల రావు, కోర్డిన్ ఏఎస్ రావు దీని వేణుగోపాలరావు ప్రసంగించడం జరిగింది 2025 సంవత్సరంలో నీట్ పరీక్షల్లో 200 మందికి గాను తిరుపతి నారాయణలో 65 ఎంబీబీఎస్ సీట్లు సాధించారు, 2026 జనవరిలో జరిగిన జై మెయిన్ స్టేషన్లో ఆల్ ఇండియాలో 12,100 వస్తే తిరుపతి నారాయణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు100 పర్సంటేలు వస్తే, తిరుపతి నారాయణ విద్యార్థి ఎన్ మహిత్ 100 సాధించాడు, అదేవిధంగా 90 పైన దాదాపు 110 మంది విద్యార్థులు సాధించారు, నారాయణ కాలేజీలో మినిట్స్ ప్రకారము ఫీజులు రాయితీలు ఇవ్వబడతాయి ఈ కార్యక్రమంలో, స్కూల్ ఏజీఎం ఫణి కుమార్ కాలేజీ ఏజీఎం లీ జు రమణారెడ్డి, వాసుదేవ రెడ్డి, నారాయణ స్కూల్ ఆర్ఐ ఆంజనేయులు, ప్రిన్సిపల్ హరికృష్ణ పాల్గొన్నారు.

## వైసిపి బలోపేతానికి కృషి చేయండి


మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న ఉబేదుల్లా

పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: వైసిపి బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరులో నూతనంగా ఎన్నికైన వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఉబేదుల్లా మాజీ ఎమ్మెల్యేను కలసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి సోషల్ మీడియాలో చురుగ్గా పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ జగన్మోహన్రెడ్డి, నాయకులు ఆనంద్. షాకీర్. పి. ద్వారకనాథరెడ్డి, నరసింహారెడ్డి, రియాజ్, మునీర్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ చైర్మన్‌గా వి. ప్రభాకర్ రెడ్డి



తంబళ్లపల్లె ఏప్రిల్ 12 ప్రభాతవార్త : తంబళ్లపల్లె మల్లయ్య కొండ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ చైర్మన్‌గా వీరం రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కొండ కింద అన్నదాన సత్రంలో జరిగిన కమిటీ సమావేశంలో అధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షుడుగా వై.నాగసుబ్బారెడ్డి, కోశాధికారిగా అశోక్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా పుట్ట శేఖర్ గుప్తా, వై.సుధాకర్ రెడ్డి, బి.బాలకృష్ణారెడ్డి, ఎం.వెంకటరమణారెడ్డి, కమిటీ సభ్యులుగా వై. భాస్కర్ రెడ్డి, టి. జయరాంరెడ్డి, టి. శేఖర్ రెడ్డి, జి. వెంకటసుబ్బారెడ్డి, కే. సాంబశివరెడ్డి, డి. ధనుంజయ రెడ్డి, జి. నరసింహులు, కే.మున్రెడ్డి, వెంకటేష్, పి.మురళి శెట్టి, డి.సత్యనారాయణ రెడ్డి, జి.గురువిరెడ్డి, వై.సతీష్, బి.శివారెడ్డి, జి.భాస్కర్ రెడ్డి, కె.చిన్న రెడ్డప్ప, రమేష్, కే.శ్రీనివాసులు, ఎన్.జయనారాయణ రెడ్డి, బి.శేఖర్ రెడ్డి, ఎస్,లక్ష్మయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రౌడీ షీటర్లు సమాజంలో సన్మార్గంలో నడవాలి

### ఎస్సై టి.అనిల్ కుమార్



తంబళ్లపల్లె ఏప్రిల్ 12 ప్రభాతవార్త : తంబళ్లపల్లె మండలం లోని రౌడీ షీటర్లు సమాజంలో సన్మార్గంలో నడవాలిని ఎస్సై టి అనిల్ కుమార్ హితబోధ చేశారు. ఆదివారం ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలలో పాలు పంచుకోరాదని అలా కానీ ఎడల చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు పోలీసులకు అందుబాటులో ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్లో ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది పాల్గొన్నారు.

## తట్టివారిపల్లె చెరువు వద్ద వ్యక్తి అనుమానాస్పద మృతి



మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త . అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం తట్టివారిపల్లి చెరువు సమీపంలో ఆదివారం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. మరణించిన వ్యక్తిని కొత్తపల్లి పంచాయతీ, రంగారెడ్డి కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ కుమారుడు శంకర్ గా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శంకర్ మద్యం మత్తులో ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి ఊపిరాడక మరణించాడా? లేక ఎవరైనా తలపై బలంగా కొట్టి హత్య చేశారా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల అసలు కారణాలు తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.

## అందరి సహకారంతో అమ్మవారి వార్షికాదాయం పెరుగుదల : ఏకాంబరం

బోయకొండ(చౌడేపల్లి), ఏప్రిల్ 12 ప్రభాతవార్త
శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం వార్షికాదయం పెరుగుదలలో అందరి సహకారముందని ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం అన్నారు. ఆదివారం ఆయన దేవస్థానం వార్షికాదాయంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. గత సంవత్సరం కంటే ఆదాయం అధికంగా వుచ్చిందన్నారు. గతేడాది రూ. 12,19,82,000లు రాగా ఈ సంవత్సరం రూ. 16,30,97,000లు ఆదాయంగా సమకూరిందన్నారు. అభిషేకాలు, వేదాశీర్వాదం, 8మార్లు హుండీ లెక్కింపు, లఘుదర్శనం, పెద్దభోగం, ఆన్‌లైన్ టిక్కెట్లు, ఫిక్సిడ్ డిపాజిట్లపై వడ్డీలు వంటివాటితో రూ. 4.11కోట్లు అదనంగా ఆదాయం సమకూరిందన్నారు. గతేడాది యాత్రీకుల మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 5కోట్లతో వెచ్చించామన్నారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నట్లు వివరించారు. మరో రూ. 5కోట్ల పనులకు దేవాదాయధర్మాదాయశాఖ కమీషనర్‌కు ఆమోదం కోసం పంపిచామన్నారు. శక్తిక్షేత్రానికి వచ్చే యాత్రీకుల మౌళిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వారి కోసం మరిన్ని వసతిగృహాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకొంటున్నామన్నారు. గోశాల పక్కనున్న నిర్మానంలో వున్న పంచాయతీరాజ్ భవనం అనివార్య కారణాల వల్ల నిలచిపోయిందన్నారు. దీంతో తనతోపాటు నియోజకవర్గ తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డిలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఆయన స్పందించిన దేవస్థానంకు బాధ్యతలు ఇచ్చారన్నారు. ఈమేరకు రూ. 2.50కోట్ల ప్రణాళికతో ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. మంజూరు వస్తే అందుబాటులో తెస్తామన్నారు. గోశాలకు సంవత్సర కాలంలోనే విరాళాల రూపంలో రూ. 15 లక్షలు ఫిక్సిడ్ డిపాజిట్ వేయించామన్నారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమ్మవారి పేరున రూ. 3.50కోట్లు ఫిక్స్‌డి డిపాజిట్ వేసినట్లు వివరించారు. దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న కూటిమి ప్రభుత్వానికి, స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు, భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.


వార్షికాదాయంపై మాట్లాడుతున్న ఏకాంబరం

## శ్రీ దిన్నె గంగమ్మ ఆలయానికి ప్రాణ ప్రతిష్ట


శ్రీ దిన్నె గంగమ్మ ఆలయానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ కుమార్

పీలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త: పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ కొత్తపల్లిలో శ్రీ దిన్నె గంగమ్మ ఆలయానికి ఆదివారం ప్రాణ ప్రతిష్ట చేసి పునర్నిర్మించారు. ఆలయ అర్చకులు ఆనంద స్వామి, తోటి అర్చకుల బృందంచే అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని భక్తిశ్రద్ధలతో గ్రామదేవత గంగమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి కంచి సూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత గంగమ్మ ఎల్లప్పుడు ఊరి పొలిమేరలో కాపు కాస్తు, గ్రామ పంట పొలాలను పచ్చగా ఉండేలా చేస్తూ, భూతప్రేతాల నుండి ప్రజలను కాపాడుతూ చల్లగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, సోము, కిరణ్, దాము, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలు ఎన్నికలు



పీలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా పీలేరు తాలూకా క్లస్టర్ కార్యాలయము నందు ఎన్నికలు జరిగినవి ఇందులో ప్రతాప్ అధ్యక్షులు, రమణ నాయక్ కార్యదర్శి, ఖాదర్ బాషా ట్రెజరర్, చిన్నప్ప అసోసియేట్ ప్రెసిడెంట్, హసన్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రెడ్డి ప్రసాద్, మాధవి, నవ కాంత్, ప్రకాష్ కుమార్, మస్తాన్, అరుణ వైస్ ప్రెసిడెంట్, భార్గవి, ప్రమీల కుమారి, ధనం జయమ్మ, రవి, శాంతా, హేమంత్ నాయక్, కుసుమ, యుగంధర్ జాయింట్ సెక్రటరీస్ శకుంతల కవిత చిట్టెమ్మ ఈసీ మెంబర్స్ గా ఎన్నుకో ఎన్నుకోవడం జరిగినది ఇందులో గురు ప్రసాద్ చైర్మన్, గంగయ్య గౌడ కన్వీనర్, విద్యాసాగర్, కుసుమ, సుధాకర్, ఉమాశంకర్, రవి, నూరుల్లా, శివరామీ రెడ్డి, హేమంత్ మరియు వివిధ డిపార్ట్మెంట్ చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ సేవక్ సంఘ్ శతాబ్ది రూట్ మార్చ్



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 12, ప్రభాతవార్త
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రం నందు ఆదివారం ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు నిర్వహించిన పథసంచలన్ (కవాతు) నగరవాసులను విశేషంగా ఆకర్షించింది విశ్వ భారతి స్కూల్ నుండి ప్రారంభమై మూడు రోడ్ల సర్కిల్ నుండి పురవీధుల గుండా పద సంచలన రూట్ మార్చ్ నిర్వహించారు వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కవాతులో ఆర్ఎస్ఎస్ ఘోష్ బృందం (బ్యాండ్ బృందం) వివిధ రకాల వాయిద్యాలను మ్రోగిస్తూ ముందు నడుస్తుండగా మధ్యలో పూలతో అలంకరించిన జీవుపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతో పాటు భగవద్వజాన్ని పూర్తి (కాషాయ జెండా) ఉంచి వెనక గణవేష (యూనిఫామ్) ధరించిన స్వయంసేవకులు ఒక క్రమ పద్ధతిలో, లయబద్ధంగా కవాతు చేస్తూ నడుస్తున్న తీరు చూపరులను ఆకట్టుకుంది పొడవునా స్థానికులు, మహిళలు భగవాద్వజంపై పూలు చల్లుతూ మంగళ హారతి పట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎస్ఎస్ సంఘ కార్యకర్త గిరీష్ కుమార్ రాజు, ఆర్ఎస్ఎస్ నాయకులు మందా నరసింహులు, సూర్యుడు నాయక్, సోమల వెంకటేశ్వర్లు, స్వయం సేవకులు పథసంచలనంలో పాల్గొన్నారు.

## కట్టు దిట్ట భద్రత మధ్య ఏపీ మోడల్ ప్రవేశపరీక్ష (ఎంట్రన్స్)




రామసముద్రం ఏప్రిల్ 12 ప్రభాతవార్త
రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష(ఎంట్రన్స్ )ఆదివారం ప్రశాంతంగా జరిగింది . మొత్తం విద్యార్థులు 154 మందిలో 150 హాజరై 4గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని ఎం ఈ వో ఆంజనేయులు, ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ తెలిపారు.విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.పరీక్ష కేంద్రం వద్ద వైద్యశిబిరాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, విద్యార్థులకు, ఇన్విజిలెటర్లకు, సిబ్బందికి సౌకర్యాలు కల్పించారు.ఎం ఈ ఓ 2ఆంజనేయులు మోడల్ పాఠశాలను తనికీ చేశారు.ఎస్సై హృషి కేశవ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జి. మోహన్ 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగింది,

# వానరులకు దాహార్తిని తీరుస్తున్న సేవా సంస్థ

## వానరులకు ఆకలి తీర్చిన అరటి పండ్లు, నేస్తం సేవా సంస్థ సభ్యుడు కొండారెడ్డి,

**మైదుకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** గత తొమ్మిది సంవత్సరాలుగా నల్లమల అడవుల్లో వానరులకు నీరు, పండ్లు అందిస్తున్న నేస్తం సేవా సంస్థ. ఈ వేసవిలో కూడా వానరులకు తాగు నీటి ఎద్దడిని నివారించడానికి సిమెంట్ నీటి తొట్లు ద్వారా తాగునీటిని నింపడం. సామాజిక బాధ్యతగా భావించి వేసవిలోనే కాకుండా గత తొమ్మిది సంవత్సరాలుగా అభయారణ్యంలో నీరులేక అలమటిస్తున్న వన్యప్రాణులకు దేశంలో అతిపెద్ద నల్లమల్ల అడవులు ఉన్న కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పోరుమామిళ్ల రహదారి నందు ఎద్దడుగు కనుమ ప్రాంతం. వనిపెంట బ్రహ్మంగారిమఠం నూతనంగా ఏర్పాటు చేసిన రహదారి కనుమ యందు నీటి కోసం తల్లడిల్లుతున్న అభయ అరణ్యంలో దాతల సహకారాలతో మైదుకూరు నేస్తం సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో టమోటాలు, అరటి, ఇతర పండ్లను కూడా నీరుతో పాటు అందిస్తూ ఆకలితో అలమటిస్తున్న వన్యప్రాణుల కోసం సేవ చేస్తూ అనేక ప్రాంతాల నుండి ప్రశంసలు పొందుతూ విజయవంతంగా నడుపుతున్నారు. నేస్తం సేవా సంస్థ కొండారెడ్డి పట్టుదల సేవాదృపదం, రెండు తెలుగు రాష్ట్రాల్లో రక్తదానం చేయడంలో ఇతరుల ద్వారా చేపించడంలో ఎప్పుడు ఫోన్ చేసినా ఆపదలో ఉన్న వారికి భరోసా ధైర్యాన్ని ఆ పరిసర ప్రాంతాల్లో రక్తదాతలను సమకూర్చి ఎంతోమందికి రక్తాన్ని అందించిన కొండారెడ్డి వార్త తెలుగు జాతీయ దినపత్రిక మాట్లాడుతూ మనిషి అవసరానికి ఏదైనా తెలియజేసే గుణం ఉన్నది కాబట్టి చెప్పగల చేసుకోగలరు అడవి ప్రాంతంలో వన్యప్రాణులు, పక్షులు ఈ వేసవికాలంలో సమయానికి నీరు ఆహారం అందక పోతే గిల గిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి. అలా ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణులు చూడగానే మనకు ఎంతో బాధ కలుగుతుంది. మానవతా దృక్పథంతో సాధ్యమైనంతవరకు మీ పరిసరాలలో పక్షుల కోసం ఎల్లప్పుడూ చిన్న సిమెంటు, లేదా నీరు తొట్టి కొన్ని గింజలు వాటికోసం మనిషి జీవితంలో కొంత సమయాన్ని కేటాయించి సేవా చేసే విధంగా నేర్పించాలని కోరారు. "నేస్తం సేవా సంస్థ" ఆధ్వర్యంలో ఈరోజు కూడా మైదుకూరుపోరుమామిళ్ళ రహదారి నల్లమల అభయారణ్యం లోని ఎద్దడుగు కణం లో ఏర్పాటు చేసిన తొట్లను శుభ్రపరచి తొట్లకు నీరు నింపి ఆకలితో అలమటిస్తున్న వన్యప్రాణుల కోసం అరటిపళ్ళు, అందించడం చేశారు. కార్యక్రమంలో నేస్తంసేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, రాజాల విక్రమ్, రాగిరి శ్రీకాంత్, షేక్ మీరవలి తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు హద్దు మీరితే సహించం : ఏఎస్పి

**రాజంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు, ఆకాంక్షలు పెట్టుకొని ఎంతో కష్టపడి చదివిస్తారని, చదువులు పక్కనపెట్టి పక్కదారి పడితే నష్టపోయేది మీరేనని ఎట్టి పరిస్థితుల్లోనూ హద్దు మేరితే సహించమని రాజంపేట ఎస్పి మనోజ్ రామ్నాథ్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మన్నూరు పి.ఎస్ పరిధిలో ని బోయిన పల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. విద్యార్థులు ఉంటున్న హాస్టల్స్ లో పరిశీలించారు. పలు కూడలిలలో విద్యార్థులు, స్థానికులతో సమావేశం నిర్వహించారు. మల్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.లింగప్ప, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా హాస్టళ్లలోని నివాస సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో, స్థానికులతో మాట్లాడి, వారు ఎలాంటి నేర లేదా అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండాలని సూచిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరించారు. రూములలో, హాస్టల్స్ లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదని, ఎటువంటి గొడవలు చేసుకోరాదని సూచించారు. గంజాయి, తదితర మత్తుపదార్థాలు సేవించరాదని పబ్లిక్ ప్రదేశాలలో బర్త్డేలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించి ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని విద్యార్థులకు హితవు పలికారు. ఇప్పటికే పలు మార్లు హెచ్చరించడం జరిగిందని గుర్తు చేశారు.


విద్యార్థులకు వార్నింగ్ ఇస్తున్న ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే

## నందీశ్వర ఆలయాన్ని దర్శించిన తులసిరెడ్డి



**వేంపల్లి:ఏప్రిల్ 12 ప్రభాతవార్త** మండలం, నంది పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వరాలయాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి దర్శించారు. ఆలయ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు రామాంజనేయరెడ్డి తులసి రెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణం లో నందీశ్వరాలయం నిర్మించబడిందని, అశాంతితో అల్లాడుతున్న ఆధునిక సమాజానికి నంది పల్లి నందీశ్వరాలయం లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు ఎంతోఅవసరం అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరిమి రెడ్డి అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, నామా వినయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిశీలించిన డి.ఎస్.పి

**ముద్దనూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** స్థానిక పోలీస్ స్టేషన్ ను జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించి మండలంలోని సమస్యలుపై ఆరా తీశారు. చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై దొంగతనాలపై ప్రత్యేక శబ్ద వహించి మట్కా గ్యాంబ్లింగ్ ఆన్లైన్ బెట్టింగ్ అసాంఘిక కార్యకలాపాలు ఫ్యాక్షన్ గ్రామాలపై ఎప్పటికప్పుడు నిగా ఉంచి ఎటువంటి సమస్యలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిఐ నగేష్ బాబుకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని, స్టేషన్ కు వచ్చు బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా నడిచి న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.



# పరారీలో ఉన్న నిందితునికి ముందస్తు బెయిల్ మంజూరు కుదరదు

## (సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** పరారీలో ఉన్న నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ కుదరదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. రాజకీయ వైరం కారణంగా తలెత్తిన హత్య, హత్యాయత్నం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ కేసులో దాదాపు 6 సంవత్సరములుగా పరారీలో ఉన్న ఓ నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును భారత అత్యున్నత న్యాయస్థానం 2026 సంవత్సరం ఫిబ్రవరి నెల 13వ తేదీన రద్దు చేస్తూ ఈ తీర్పును వెలువరించింది. 4 వారాలు లోగా దిగువ కోర్టులో లొంగిపోవాలని కూడా ఆదేశించింది. బల్ముకుంద్ సింగ్ గౌతం ఎదిరి మధ్యప్రదేశ్ రాష్ట్రం మరియు మరొకరు కేసులో జస్టిస్ జె.బి.పార్దివాల మరియు జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం 2017వ సంవత్సరం నుండి ధర్యాప్తు నుండి తప్పించుకుంటూ ఐపిసి సెక్షన్-302 తో సహా తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక నిందితుడికి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్-438 క్రింద ముందస్తు అరెస్టు నుండి రక్షణను కల్పించడం ద్వారా మధ్యప్రదేశ్ హైకోర్టు తన విచక్షణాధికారాన్ని అనుచితంగా వినియోగించిందని తీర్పునిచ్చింది. జనవరి 19, 2024 నాటి మధ్యప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ అసలు పిర్యాదుదారు అప్పీలు దాఖలు చేయగా ఆ ఉత్తర్వులో నిందితుడు విచారణ కోర్టు ముందు లొంగిపోయి సాధారణ బెయిల్ కోరాలని, అలాగే తగిన షరతులు విధించి అదే రోజు విచారణ కోర్టు బెయిల్ మంజూరు చేయాలని కూడా ఆదేశించారు. వివరాలలోకి వెళితే... రాజకీయ వైరం కారణంగా చెలరేగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో 2017వ సంవత్సరం జూన్ నెలలో నమోదైన 3 ఎఫ్ఐఆర్‌ల నుండి ఈ కేసు వెలుగులోకి వచ్చింది. ప్రధాన ఎఫ్ఐఆర్‌లో నిందితుడు ప్రాణాంతక ఆయుధాలతో వున్న 100 నుండి 150 మంది వ్యక్తుల గుంపుతో కలిసి పిర్యాదుదారుల బృంధంపై దాడి చేసి కాల్పులు జరిపాడని, ఈ దాడిలో బాబు చౌదరి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా అతను తరువాత మరణించాడని ఆరోపించబడింది. తదనంతరం కేసుకు ఐపిసి సెక్షన్-302 అన్వయించబడింది. ప్రత్యర్ధి వర్గం కూడా ఓ క్రాస్ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. సంఘటన జరిగిన తేదీ నుండి నిందితుడు పరారీలో వున్నాడు. మరియు అతని అరెస్టు కోసం బహుమతులు కూడా ప్రకటించబడ్డాయి. సిఆర్‌పిసి సెక్షన్-82, 83 ల క్రింద ప్రకటన కోసం చర్యలు ప్రారంభించినప్పటికీ అతను అధికారికంగా పరారీలో వున్న నేరస్తుడిగా ప్రకటించబడ్డాడని రికార్డులో నిశ్చయంగా రుజువు కాలేదు. అయినప్పటికీ అధికారిక ప్రకటన లేక పోయినప్పటికీ అతను చాలా కాలం పాటు ధర్యాప్తు నుండి తప్పించుకోవడం వలన ముందస్తు బెయిల్ పొందుటకు అనర్హుడవుతాడని సుప్రీం కోర్టు ఈ తీర్పునిచ్చింది. అంతేగాక ముందస్తు బెయిల్ అనేది వ్యక్తులను ఏకపక్ష అరెస్టుల నుండి రక్షించడానికి ఉద్దేశించిన ఒక అసాధారణ పరిష్కారం అని, దానిని సాధారణ లేదా యాంత్రిక పద్ధతిలో మంజూరు చేయరాదని కోర్టు పునరుద్ఘాటిస్తూ సుశీల అగర్వాల్ ఎదిరి స్టేట్ ఆఫ్ (ఎన్.సిటి ఆఫ్ ఢిల్లీ) కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును గుర్బక్ష్ సింగ్ సిబ్బియా ఎదిరి స్టేట్ ఆఫ్ పంజాబ్, ప్రశాంత్ కుమార్ సర్కార్ ఎదిరి ఆసిస్ ఛటర్జీ వంటి పూర్వపు తీర్పులను కూడా ప్రస్తావిస్తూ నేరం యొక్క తీవ్రత, పారిపోయే అవకాశం సాక్షులను ప్రభావితం చేసే అవకాశము మరియు న్యాయంపై మొత్తం ప్రభావం వంటి అంశాలను న్యాయ స్థానాలు తప్పనిసరిగా పరిగణన లోనికి తీసుకోవాలని కూడా ధర్మాసనం నొక్కి చెప్పింది. ఒక నిందితుడిని పరారీలో వున్న వ్యక్తిగా ప్రకటించడంలో ప్రక్రియా పరమైన అవకతవకలు ఉన్నప్పటికీ కేసు ప్రాథమికంగా అపద్దంగా లేదా అతిశయోక్తిగా కన్పించనంత వరకూ తీవ్రమైన నేరాలలో కేవలం ఆ ఒక్క కారణంతో ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి వీలు లేదని నిర్ధారించడానికి ధర్మాసనం విపన్ కుమార్ ధీర్ ఎదిరి స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసుపై కూడా ఆధారపడి విశ్లేషించినంతట ప్రస్తుత కేసులో అటువంటి అసాధారణ పరిస్థితులు ఏవీ కనుగొనబడలేదని అదే కేసులో సహ నిందితుడి నిర్దోషిత్వ తీర్పుపై మధ్యప్రదేశ్ హైకోర్టు ఆధారపడటాన్ని తిరస్కరిస్తూ తాను పాల్గొనని విచారణలో నమోదైన తీర్పుల ఆధారంగా పరారీలో వున్న నిందితుడు సమానత్వాన్ని కోరలేదని సుప్రీం కోర్టు పేర్కొంటూ మోస ఎదిరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కేసులో కేరళ హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని సహ నిందితుడి విచారణ సమయంలో పరారీలో వున్న నిందితుడికి వ్యతిరేకంగా సాక్ష్యాలను ప్రవేశపెట్టాల్సిన బాధ్యత ప్రాసిక్యూషన్ పై ఉండదని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల సహ నిందితుడి నిర్దోషిత్వ తీర్పు "పరారీలో వున్న నిందితుడికి" దానంతట అదే ప్రయోజనం చేకూర్చదు. నిందితుడికి నేర చరిత్ర ఉందని గాయపడిన ప్రత్యక్ష్య సాక్షిని బెదిరించినందుకు 2019 లో వేరొక ఎఫ్ఐఆర్ నమోదైందని కూడా న్యాయ స్థానం గమనించింది. ఈ ఘటనలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న తుపాకులను ఇంకా స్వాధీనము చేసుకోలేదు. ఈ పరిస్థితులలో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు విపరీతమైనదిగానూ మరియు అన్యాయమైనదిగానూ పరిగణించబడిందని కోర్టు వెలిబుచ్చింది. బెయిల్ తరువాత దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు ఎలాంటి ఆరోపణ లేదనే వాదనను ఉద్దేశించి అటువంటి అంశాలు బెయిల్ రద్దు ప్రక్రియకు మాత్రమే వర్తిస్తాయని బెయిల్ మంజూరు ఉత్తర్వుల యొక్క చట్ట బద్ధతను పరిశీలించేటపుడు కాదని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్ మంజూరుకు వ్యతిరేకంగా చేసే అప్పీలును దురుద్దేశ్యం, చట్ట విరుద్ధత మరియు సంబంధిత అంశాలను పరిగణించడంలో వైఫల్యం వంటి కారణాల ఆధారంగానే అంచనా వేస్తారని, అంతేగానీ తదుపరి ప్రవర్తన ఆధారంగా కాదని పునరుద్ఘాటించడానికి న్యాయ స్థానం అశోక్ ధంకాడ్ ఎదిరి స్టేట్ ఆఫ్ (ఎన్.సిటి ఆఫ్ ఢిల్లీ) కేసును ప్రస్తావన చేస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును ప్రక్కన పెడుతూ నిందితుడు నాలుగు వారాలు లోగా సంబంధిత కోర్టు ఎదుట లొంగిపోవాలని, లొంగిపోయిన తరువాత నిందితులు సాధారణ బెయిల్ కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు నిందితులను ఆదేశిస్తూ ఈ విషయంలో మధ్యప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు ఎంత మాత్రం హేతుబద్ధంగా లేవని తేల్చి చెబుతూ పరారీలో వున్న వారికి అరెస్టుకు ముందే బెయిల్ మంజూరు చేయడం సబబు కాదని, కుదరని తేల్చి చెబుతూ సుప్రీం కోర్టు తే.13.02.2026 దీన ఈ తీర్పును వెలువరించింది. (శీర్షిక: బల్ముకుంద్ సింగ్ గౌతమ్ ఎదిరి మధ్యప్రదేశ్ స్టేట్ అండ్ అనదర్, సైటేషన్: 2026 ఐఎన్ఎస్‌సి 157, క్రిమినల్ అప్పీల్ ఎస్ఎల్‌పి నెం.15349/2024)

## కస్తూర్బా జూనియర్ కాలేజి
# భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మైదుకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించబడిన కస్తూర్బా జూనియర్ కాలేజీ భవనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. సుమారు రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఈ నూతన భవనం ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు అనుకూలంగా రూపుదిద్దుకుంది. విశాలమైన తరగతి గదులు, సరైన మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యాసానికి అనువైన వాతావరణంతో ఈ కాలేజీ భవనం మైదుకూరు ప్రాంత విద్యా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకనుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా నగర స్థాయి విద్యను అందుకునేలా ఈ నిర్మాణం దోహదపడుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. భవన నిర్మాణాన్ని నాణ్యతతో, సమయానికి పూర్తి చేసిన కాంట్రాక్టర్ ఆకుల కృష్ణయ్య ను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి షంషుద్దీన్, పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, ప్రముఖ టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్షల్లో స్టేట్ లెవెల్‌లో ప్రతిభ..




**సుండుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** హైదరాబాద్ వారు నిర్వహించిన అబ్బాస్ ఐటీ వల్లంపేడ్ ప్రతిభా పరీక్షల లో స్టేట్ లెవెల్‌లో ఆర్ఎస్ఎస్ఎం, సైన్స్, మ్యాథమెటిక్స్, రీజనింగ్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణ రావు, గజ్జల శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, అబ్బాస్ ఫౌండర్ పవన్, ఏపీ సీఈఓ సాయిరాం చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 13 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గుణశేఖర్, రెడ్డయ్య, అనిత, కరస్పాండెంట్ రెడ్డి చర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జ్యోతిలో ఘనంగా గంగమ్మ జాతర



**సిద్దవటం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** మండలంలోని జ్యోతి గ్రామంలో ఆదివారం గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. జ్యోతి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ గంగమ్మ అమ్మవారి జాతర శనివారం ప్రారంభమయ్యింది. అమ్మవారిని నిలబెట్టుట, సాయంత్రం అమ్మవారి చరిత్ర కథ, ఊరేగింపును నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి యాటలను బలి ఇచ్చారు. జాతరకు వచ్చిన నాయకులకు అమ్మవారి తీర్థ ప్రసాదము అందజేసినారు జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో రహదారులు కిక్కిరిసిపోయినవి.

## నేడు జ్యోతిలో బండలాగుడు పోటీలు

**సిద్ధవటం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** గంగమ్మ జాతర సందర్భంగా సోమవారం వృషభ రాజములచే బండలాగుడు లాగుడు పోటీలను నిర్వహించనున్నారు. మొదటి బహుమతి 1,00,116, రెండవ బహుమతి 70,116, విరాళ దాతలు విన్నపురెడ్డి రవిశంకర్ రెడ్డి, జ్యోతి శివారెడ్డి, పిన్నపురెడ్డి రాజా భార్గవ్ రెడ్డి, 3వ బహుమతి 45,116, విరాళ దాతలు పిన్నపురెడ్డి చెన్నారెడ్డి, పిన్నపురెడ్డి రామమూర్తి రెడ్డి, 4వ బహుమతి 25,116, విరాళ దాతలు చిన్న వెంకటసుబ్బారెడ్డి, 5వ బహుమతి 15,116, బోవిళ్ళ నరేష్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి బహుమతులు ఇవ్వనున్నారు. భక్తి, భావ్యత, సంప్రదాయ సమ్మేళనంగా జరిగే బండలాగుడు పోటీలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని నిర్వాహకులు తెలిపారు

# పబ్బతి లక్ష్మీదేవికి నివాళు



**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** బద్వేలు పట్టణానికి చెందిన పబ్బతి శివరాం గారి మాతృమూర్తి పబ్బతి లక్ష్మీదేవి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసి, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, కొంకుల రాంబాబు, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివరెడ్డి, బోవిళ్ళ నరసింహారెడ్డి, నరసింహ రెడ్డి, గురుప్రసాద్ రెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు, కోటపాటి పెంచలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టిన దొంగలు.



**కాశినాయన ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** కాశినాయన మండలం రెడ్డి కొట్టాలా జగనన్న కాలిని లో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లో ఎవరో గుర్తు తెలియని దొంగలు పగల గొట్టి ఆయిల్ మొత్తం కింద పడవేసి అందులోని వైర్స్ తీసుకో పోడం జరిగింది ఈ విషయం పై కరెంట్ అధికారులు విచారిస్తున్నారు ఇలా చేయడం వల్ల గ్రామంలో కరెంట్ లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు ఇలా ప్రతి రోజు ఎక్కడో ఒకచోట దొంగతనాలు జరుగుతున్నాయి వీటిని అరికట్టడానికి పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు రీ సర్వే పై గ్రామసభ

**దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దువ్వూరులోని సచివాలయం1లో దువ్వూరు గ్రామ రెవెన్యూ పొలంలో జరిగే రీ సర్వేపై గ్రామసభ నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. దువ్వూరు రెవెన్యూ గ్రామంలో దువ్వూరు, పుల్లారెడ్డి పేట, సంజీవరెడ్డి పల్లె, ఎంకుపల్లె, ఏకోపల్లె, మూడిళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన భూములు ఉంటాయని వారందరూ పాల్గొని రీ సర్వే జరిగే విధానం పై అవగాహన పెంచుకోవాలన్నారు. తమ పొలాల వద్దకు గ్రామ సర్వేయర్లు రీ సర్వేకు వచ్చేటప్పుడు వాటి రికార్డులను చూపించాలని తెలిపారు. రీ సర్వే సక్రమంగా జరిగేందుకు రైతులందరూ సహకరించాలన్నారు. ఈ గ్రామ సభకు దువ్వూరు రైతులు హాజరుకావాలని కోరారు.

## రేపు దివంగత పీఠాధిపతులు
## ఆరాధన మహోత్సవ ఆహ్వానం..

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం 7 వ తరం 11వ మఠాధిపతి మా తండ్రి గారైన శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి 5 వ ఆరాధన గురుపూజ మహోత్సవము చైత్ర బహుళ ద్వాదశి రోజున అనగా 14 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ద్వారా పూజ, రాత్రికి గ్రామోత్సవం జరుగునని 8 వ తరం వంశస్థులు 12వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి తెలిపారు. కావున మఠాధిపతి వారి శిష్యులకు, భక్తులకు, పుర ప్రజలకు మఠాధిపతుల వారి యొక్క కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరడమైనది.

# బకాయిల చెల్లింపులలో సాక్షాత్తు అసెంబ్లీలోనే అసత్య ప్రకటనలు

## 27 వేల కోట్లకు 15 వేల కోట్లు ఇస్తే మొత్తం చెల్లించినట్లా?

## ప్రభుత్వంపై ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి ధ్వజం

**రాజంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** 15000 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించి, ఉద్యోగుల బకాయిలన్నింటిని చెల్లించినట్లు కూటమి ప్రభుత్వం సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రకటన చేయడం ఉద్యోగులను వంచించడమేనని, ఇంకా 27 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందని, ఉపాధ్యాయులకు మాత్రం సరెండర్ లీవ్ లు చెల్లించడం లేదని ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి ధ్వజం ఎత్తారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఆదివారం రాజంపేటలో జరిగిన ఎస్ టి యు రీజియన్ సమావేశంలో హెచ్చరించారు. మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కన్వీనర్ పెంచలయ్య అధ్యక్షతన నిర్వహించిన రీజియన్ సమావేశంలో రాజంపేట నందలూరు సుండుపల్లి వీరబల్లి మండలాల ఎస్ టి యు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర జాప్య చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోక పోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారం చేపట్టిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామన్న ఆర్థిక బకాయిలు, రెండేళ్లయినా పూర్తి చెల్లింపులకు నోచుకోలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం యస్.టి.యు మూడు దశల ఉద్యమ శంఖారావం ద్వారా ఉద్యమాలు చేపట్టిందని భవిష్యత్తులో ఫ్యాప్టో, ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. యస్.టి.యు రాష్ట్ర నాయకులు సుబ్రమణ్యం రాజు, ఇలియాస్ బాషా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది మేరకు ఆర్థిక బకాయిల్ని చెల్లించినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం తగదన్నారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యం అన్నారు. ఈ సమావేశంలోయస్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగమేశ్వర్ రెడ్డి పాలకొండయ్య మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు ఆగ్రహిస్తే ఏమి జరిగిందో పాలకులకు తెలియనిది కాదన్నారు. తక్షణమే స్పందించి సంఘాల నాయకులను చర్చలకు పిలిపించి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అల్లం అశోక్ కుమార్, బాలగంగి రెడ్డి, రమణారెడ్డి, అన్నపూర్ణమ్మ, రవీంద్రారెడ్డి, నరసింహులు, సుబ్రహ్మణ్యం రాజు, ఓబులేసు, సత్యనారాయణ, సాయన్న, రవిశంకర్ రెడ్డి, ఆరిపుల్లా, షఫీ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి